గోడ గడియారం ఠంగ్ మని కొట్టింది. అది చూపించే టైమెంతో తెలిసినా అలవాటు ప్రకారం నా చూపు అటే మళ్ళింది. ఏడున్నర. మరొక్క అర గంట పోతే ఎనిమిది. సృష్టిలో దేనితోనూ నిమిత్తం లేకుండా పరుగెడుతూంది గడియారం. బాబు ఆటబొమ్మల మధ్య కూర్చుని కేరింతలు కొడుతూ ఆడుకుంటున్నాడు. మధ్య మధ్య ఆట బొమ్మని తీసి నేలకేసి కొట్టి ఏదో ఘన విజయం సాధించినట్లుగా చప్పట్లు చరుస్తున్నాడు. ఆ 'కీ' బొమ్మ కొన్న రెండు రోజులకే దాని కాళ్ళూ చేతులూ విరిచి పోగులు పెట్టాడు. అయినా, ఇంకా ఎందుకో ఆ బొమ్మ ఉంటేనేగాని వాడికి ఆట తోచదు. ఏ మూల పడి ఉన్నా పాకురుకుంటూ వెళ్ళి ఆ బొమ్మ తెచ్చుకుని నేలకేసి కొడుతూంటాడు. అందులో ఏదో ఆనందం, తృప్తి.

నా ఆలోచనల్లో మరో అరగంట అవలీలగా గడిచిపోయింది. గడియారం ఎనిమిది గంటలు కొట్టింది. ఏదో పెద్ద ఆఫీసరులా గడియారం వంక ఓ సారి చూసి, చేతిలో ఉన్న కీ బొమ్మ బలం కొద్దీ గట్టిగా విసిరి, పాకుకుంటూ వచ్చి నా ఒడిలో నిద్రపోయాడు బాబు. వాడు నిర్దయగా పారేసిన బొమ్మ నా కాళ్ళ దగ్గరే వచ్చి పడింది. నా మనసు లాగే ముక్కలైంది అది కూడా. దానికి ప్రాణం లేదు, కన్నీరు కార్చేందుకు. మనసు లేదు మమతలు పెంచుకునేందుకు. దాన్ని విరిచిన బాబు మాత్రం విశ్రాంతిగా నిద్రపోతున్నాడు నా ఒడిలో, ఆ భగవంతుడిలాగే!

వీధి తలుపు చప్పుడైంది. 'అన్నావికో భర్త' అన్నట్లు వేళ కొసారి ఇంట్లో భార్య, పిల్లలు ఉన్నారు, ఇంటికి త్వరగా చేరుకోవాలనే సదుబుద్ధి పుడుతూ ఉంటుంది ఆయనకి. ఆ రోజే నాకు మహాపండుగ. బాబుని తీసి క్రింద బొంత మీద పడుకోబెట్టి పరుగున వెళ్ళాను తలుపు తీయడానికి.

కాని, ఎదురుగా రమని చూసేసరికి నా ఉత్సాహం అంతా నీరు కారిపోయింది. ఆ క్షణంలో రమని నాలుగు తిట్టి పంపించేయాలనిపించింది. కాని, నాకు నిస్సార జీవితానికి మిగిలినది దాని ఆప్యాయత ఒక్కటే. ఆ పాటి సానుభూతి కూడా నా మీద చూపించే వాళ్ళు లేకపోతే నేను బ్రతకలేనేమో?

"అక్కయ్యా, అలా ఉన్నావేం?' రమ ఎప్పుడొచ్చినా నన్నడిగే మొదటి ప్రశ్న అదే. ఈ రోజు అది కొత్త కాదు.

'నాకేం? బాగానే ఉన్నానే!' మామూలుగానే అన్నా దాని వెనక నేను పడే బాధ రమకి తెలుసు. రోజూ కాలేజీ నుండి వస్తూనే మా ఇంటికి వచ్చి ఏవో కుట్లు, అల్లికలు నేర్చుకోవడం రమకి అలవాటు. ఈ రోజు ఉదయమే వచ్చి వెళ్ళిపోయింది. మరి ఇప్పుడెందుకొచ్చినట్లో?

'బాబు నిద్రపోయాడా, అక్కయ్యా? బావ ఇంకా రాలేదా?'

'లే' దన్నట్లు తల ఊపాను.

'అరెరె! ఇదేమిటి! 'కీ' బొమ్మ ఇలా పగుల కొట్టాడు బాబు?' నేలమీద పడి ఉన్న 'కీ' బొమ్మ అతకడానికి ప్రయత్నిస్తూ అడిగింది రమ.

'నా జీవితంలాగే అది కూడా ముక్కలైంది. ఇక దాన్ని అతకడానికి ప్రయత్నించకు, రమా! అతకబడినా ఎప్పటిలా ఆడలేదు అది.' అర్థం కానట్లు చూసింది రమ నా వైపు. 'ఏమిటో, అక్కయ్యా! ఎప్పుడూ ఏదో విరక్తిగా మాట్లాడతావు తప్ప సరదాగా నాలుగు కబుర్లు చెప్పవు. అది సరే కాని, రేపు మా కాలేజీలో ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ ఉంది. "నిజ జీవితంలో స్త్రీ పాత్ర" మీద వ్రాయాలి. నువ్వు ఏదైనా వ్రాసి ఇస్తే నేను పాల్గొంటాను, అక్కా." చిన్నప్పటి నుండి నాకు కథలు, వ్యాసాలు, చిన్నచిన్న కవితలు అంటే ఆకర్షణ ఎక్కువ. నాకున్న స్వల్ప జ్ఞానంతోనే జరిగిన, జరుగుతున్న అన్యాయాలను విమర్శించి, రచనాత్మకమైన విప్లవం బయలుదేరదీయాలని నా ఆశ. కాని, నా ఆశలు, ఆశయాలు చిగర్చక ముందే వాటిని సమూలంగా త్రుంచివేశాడు భగవంతుడు.

మరునాడు ఉదయం వచ్చేటప్పటికి వ్రాసి ఉంచమని చెప్పి వెళ్ళిపోయింది రమ. మళ్ళీ నేను, నా ఆలోచనలు మిగిలిపోయాం ఒంటరిగా, గదిలో.

• • •

మాది ఒక అపరిమిత కుటుంబం. అమ్మ, నాన్న, నలుగురం అక్కాచెల్లెళ్ళం. తెలిసో తెలియకో వంశదీపకుడి కోసం ఎదురుచూసి చూసి, తన వంశాన్నే పెంచుకున్నారు నాన్న. నాన్నకి వచ్చే మూడు వందల జీతంలో పేదరికానికి, పెన్నిధికి మధ్య నలిగిపోయింది మా కుటుంబం. బాధ్యత పెరగడంతో ఏ ఒక్కరినీ సంతృప్తికరంగా పెంచలేక పోయారు అమ్మా, నాన్న. అక్కని మాత్రం ఎలాగో ఎస్. ఎస్. ఎల్. సి. వరకు చదివించారు. తరవాత పుట్టిన వాళ్ళం ఆ పాటి చదువుకి కూడా నోచుకోలేదు. మెడిసిన్ చదవాలని, డాక్టర్ నవ్వాలని ఏవేవో కలలు కంటున్న నేను సెకండ్ ఫారమ్‌లోనే చదువుకి స్వస్తి చెప్పి ఇంట్లో కూర్చున్నాను. తోటి పిల్లలంతా ఆడుతూ పాడుతూ స్కూలుకి వెళుతూంటే కన్నీరు కార్చడం తప్ప ఇంకేం చెయ్యలేకపోయాను ఆ చిన్న వయస్సులో. ఎస్. ఎస్. ఎల్. సి. లో ఉండగానే అక్కకి వరాన్వేషణ మొదలయింది. 'జూ'లో జంతువులా ఎంతో మంది వచ్చి చూసుకుని వెళ్ళేవారు అక్కని. మనసుకి లేని వెల మనిషికి కట్టే ఈ కలికాలంలో మా ఆర్థిక పరిస్థితి తెలిసిన ఏ ఒక్కరూ వెనుదిరిగి చూడలేదు... అహర్నిశలూ అమ్మ, నాన్న దిగులుతో క్రుంగిపోయేవారు. పుట్టిన దగ్గర నుండి ఆడదానికి ఇదొక్కటే సమస్యా? పెళ్ళి ... పెళ్ళి ... పెళ్ళి ... ఆడదానిగా జన్మించడంలో పరమార్థం ఇదేనా? మరి ఏ ఆదర్శాలు, ఆశయాలు ఉండకూడదా? ఆ మూడు ముళ్ళతో కోరిక లన్నింటినీ బంధించేయడమేనా? ఏదో తెలియని ఆవేశం పొంగు కొచ్చేది నాలో. 'వద్దు ... భగవాన్! ఇలాంటి ఆడజన్మ మాత్రం ఎవ్వరికీ వద్దు ...' ఎన్నోసార్లు భగవంతుణ్ణి ప్రార్థించాను. నేను, నా ఆవేశం అమ్మకి ఒక తీరని సమస్యగా తయారయ్యాం. అనుక్షణం ఏదో జ్ఞాన బోధ చేస్తూనే ఉండేది అమ్మ—'ఆడదానికి ఆవేశం పనికిరాదు, లలితా! ఓడలేని ఆడది బ్రతకలేదు లోకంలో. ఈ పెళ్ళిళ్ళ ఆచారం ఈనాటిది కాదు. పురాణాల కాలంనుంచీ తరతరాలుగా వస్తున్నది. నువ్వొక్కర్తివి లోకం మీద కక్షగట్టి ఏం సాధించలేవు' అని. అందులోనూ కొంత నిజముందని పించింది నాకు.

ఒక పూట కడుపునిండా అన్నం తింటే, రెండవ పూటకి సమస్యగా ఎంతకాలం ఈ జీవితం గడపటం? అమ్మ, నాన్న కలలు గన్న వంశదీపకుడు వంశాన్ని ఉద్ధరించలేదు సరికదా, మాకు పూట కూటికి కూడా నోచుకోలేని పరిస్థితి తెచ్చిపెట్టాడు. ఉన్నది చాలక, లేనిది తేలేక క్షణక్షణం అమ్మ పడే ఆవేదన... అబ్బ! ఎప్పటికీ మరిచిపోలేను. ఒకపక్క పెళ్ళి కెదిగిన ఆడపిల్లలం గుండెమీద కుంపట్లలా తయారయ్యాం. అమ్మ మాత్రం ఏం చేస్తుంది?

ఎందుకో ఈ రోజు ఉదయం నుండి గతం నన్ను పీడిస్తూంది. ఎలాగో ఇల్లు

అదో అందం          ఫోటో— బి. పి. రెడ్డి (హైదరాబాదు)





- కుమారి లక్ష్మి

తాకట్టు పెట్టి ఇద్దరిని ఇంటి నుండి సాగనంపారు. ఉన్న ఇల్లు కాస్తా కూడా ఊడిపోయింది. చిన్నక్కని చిన్నప్పుడే మామయ్యకి పెంపకం ఇచ్చేశారు పెంచే శక్తి లేక.

• • •


ఆ రోజు ఆదివారం. నాన్న ఉదయం లేస్తూనే హడావిడిగా వంటింట్లోకి వచ్చారు. 'పద్మా! కొంప మునిగింది. వరహాలు వస్తున్నాడు. ఏం చెయ్యమంటావు?' అమ్మ ముఖం తెలవేసింది. ఎందు కింతగా భయపడుతున్నారో నా కర్థం కాలేదు.

భయపడిన క్షణం రానే వచ్చింది. వరహాలు వీధి గుమ్మం దగ్గరే నిలబడి గర్జించాడు. 'ఏమోయ్, రామారావ్! నన్ను చూసి ముఖం చాటుచేసుకుంటా వేమిటి? రా బయటికి.' నేను భయం భయంగా బయటికి తొంగి చూశాను. ఎర్రని చింతనిప్పుల్లా ఉన్నాయి అతని కళ్ళు. దాదాపు 30 ఏళ్ళ వయసుంటుంది.

నాన్న ఎలాగో ధైర్యం కూడగట్టుకుని బయటకు నడిచారు. 'మీరా?! ప్రొద్దున్నే ఇలా వచ్చారేం? రండి, రండి. కూర్చోండి.' కూర్చోబెట్టేందుకు కుర్చీ, బల్ల అయినా మిగల్లేదు ఇంట్లో. దేని మీద కూర్చోమనో నాన్న ఉద్దేశం? తలుపు పక్కనే ఉన్న నాకు మాటలు స్పష్టంగా వినిపిస్తున్నాయి. 'అసలు మూడు ... వడ్డీ రెండు ... మొత్తం అయిదు వేలు రేపు సాయంకాలంలోగా నా చేతిలో పడకపోతే నా అంత చెడ్డవాడుండడు.' నాన్న కంట నీరు ధారలుగా కారుతూంది.

"బాబూ! నా పరిస్థితి కూడా ఒక్కసారి ఆలోచించు. ఉన్నవాళ్ళంతా ఆడపిల్లలు. ఇద్దరికి పెళ్ళిచేసి ఇప్పటికీ అప్పుల్లో మునిగి తేలుతున్నాను. ఇంకా ఒక బాధ్యత మిగిలిపోయింది. రేపటిలోగా అయిదు వేలు ఎవరి కాళ్ళు పట్టుకుని తెమ్మంటావు, బాబూ? నా ప్రాణానికి వెల కట్టినా అయిదు వేలు రావు. ఇన్నాళ్ళు ఓపిక పట్టిన వాడివి మరొక నెల రోజులు గడువు ఇవ్వు. తల తాకట్టు పెట్టయినా నీ అప్పు తీర్చేస్తాను. ఈ బీద బ్రాహ్మడి మీద భగవంతుడికి ఎలాగా దయ లేదు. నువ్వైనా కనికరించు. నీ ఋణం జన్మలో తీర్చుకోలేను."

అమ్మ బ్లడ్ ప్రెషర్ వచ్చి మంచం మీద కూలబడింది. ఏం చెయ్యాలో తోచని అయోమయ స్థితిలో నిలుచుండిపోయాను నేను, కరుణించని దేవుణ్ణి ప్రార్థిస్తూ. ఎందుకో నాకు దేవుడిమీద కోపం రావడం లేదు. చేజేతులా సంతానాన్ని పెంచుకున్న వాళ్ళే దోషిగా కనబడుతున్నారు నా కంటికి. నెల రోజులు గడువు ఇమ్మంటున్నారు నాన్న. ఈ నెల రోజుల్లో అయిదు వేలు ఎక్కడినుండి సంపాదిద్దామనో? తాకట్టు పెట్టటాని కయినా అమ్మ మెడలో పసుపు తాడు, నా చేతికి మట్టి గాజులు తప్ప ఇంకేమీ ఇంట్లో లేవే? ఇద్దరి మధ్య కొన్ని క్షణాలు మౌనంగా దొర్లాయి. తరవాత ఏం ఆలోచించారో ఏమో వరహాలుని తీసుకొని బయటకు నడిచారు నాన్న.




"చెట్టుమీదా పిట్టుండీ" చిత్రం—బి. పి. రెడ్డి (హైదరాబాదు)

వీధిలోనుండి తిరిగి వచ్చిన నాన్న ముఖంలో ఎప్పుడూ లేని ఆనందం, తృప్తి కనిపించాయి నాకు. 'పద్మా!! మన కష్టాలు తీరిపోయాయి, పద్మా! నేను చెప్పలేదే మన లలిత ఏమైనా అదృష్టవంతురాలని ...' సంతోషంతో ఉక్కిరిబిక్కిరి అయిపోతూంది అమ్మ. నాన్న చెప్పేదేమిటో నా కర్థం కాలేదు. రెండు, మూడు రోజుల తరవాత అమ్మ మాటల్లో చెప్పింది — తనకి ఉన్న బాకీ క్రింద వరహాలు నన్ను పెళ్ళిచేసుకుంటాడని. నా స్థానంలో మరొకరైతే ఆ వార్త విని ఉబ్బి తబ్బిబ్బయి పోయేవారేమో? కాని, నాలో ఆమాత్రం ఏ విధమైన భావాలు కలగలేదు. కన్న తల్లిదండ్రులే పిల్లల నమ్ముకునే పరిస్థితి భారత దేశంలో కొత్తది కాదేమో ననిపించింది నాకు!

నా తటస్థభావం చూసి అమ్మ ఏం చేయలేక, చెప్పలేక మథనపడేది. కాని, ఎందుకో నాన్నగాని, అమ్మగాని నా అభిప్రాయం స్పష్టంగా అడగలేదు. ముహూర్తం నిశ్చయం అయ్యాక అమ్మ మెల్లగా విషయం కదిపింది నా దగ్గర. మొత్తం మీద నేను అదృష్టవంతురాలి ననేదే అమ్మ సంభాషణ సారాంశం. నా తల్రాత తనే వ్రాసినట్లుగా అమ్మ చెపుతుంటే నా కాశ్చర్యం అనిపించింది.

నిరాడంబరంగా గుడిలో పెళ్ళి జరిగిపోయింది.

గడిచిన ఎన్నో రాత్రులలాగే తొలి రేయి కూడా గడిచిపోయింది.

• • •

ఉదయం ఏడు గంటలకి ఆఫీసుకని వెళ్ళిన ఆయన రాత్రి పన్నెండు గంటల వరకు ఇంటికి రాకపోవటంతో ఈ మధ్య వ్యవధిలో ఊసుపోక కథలు వ్రాయటం అలవాటు చేసుకున్నాను. నా అనుభవ సత్యాలో, మరి నా అడుగంటిన ఆదర్శాల ఫలితాలో నా కథలన్నీ వాస్తవికానికి దగ్గరగా ఉండేవి. చాలా కథలు ప్రచురితమయ్యాయి. ఎంతమందో అభిమానులు ఉత్తరాలు వ్రాశారు. కాని, పాఠకుల అభిప్రాయాలతో తృప్తి లభించలేదు నాకు. ముఖ్యంగా అతని విమర్శ తెలుసుకుందామని నా ఆత్రత. కాని, ధైర్యం చేసి అడగలేకపోయాను. ఏదో అత్యవసరమైన పని ఉంటే తప్ప పలకరించే అలవాటు లేని మనిషి.

దీపావళి కథల పోటీలో బహుమతి వచ్చినట్లు తెలిసిన క్షణం మాత్రం సంతోషం పట్టలేకపోయాను. 'ఏమండీ! చూడండి, నా కథకి ఫస్టు ప్రైజు వచ్చిందట. మన బాబు పుట్టిన వేళ ఎంత మంచిదో!' నా చేతిలో ఉత్తరం అందుకున్నారు. నేను చూస్తూండగానే అది నాలుగు ముక్కలై గాలిలో కలిసిపోయింది. ఏదో ప్రతీకార వాంఛ ప్రస్ఫుటంగా కనిపిస్తూంది ఆ ముఖంలో. 'ఈ రోజు తరవాత మళ్ళీ ఏదైనా కథ వ్రాసినట్లు తెలిస్తే నీకూ, నాకూ ఎటువంటి సంబంధమూ ఉండదు. చూసుకో' (ఇప్పుడేదో మహా సంబంధం ఉన్నట్లు!) నేను త్రుళ్ళిపడ్డాను. నా కథలకి, నిత్య జీవితానికి ఏం సంబంధమో నా కెంత ఆలోచించినా తట్టలేదు. 'నీ ఎత్తులు తెలుసుకోలేనంతటి అమాయకుణ్ణి మాత్రం కాను. నువ్వేదో పెద్ద రచయిత వైపోయి, అందరూ నన్ను ఫలానా రచయిత్రిగారి భర్త అంటూంటే గర్వంతో పొంగిపోదా మనుకుంటున్నావు గాబోలు! బ్రతికినంతకాలం నా భార్యగా నువ్వు బ్రతకాలి గాని, నీ భర్తగా నేను ఈ లోకంలో బ్రతకలేను.' అనుకోని ఈ సంఘటనకి నేను మ్రాన్పడి అచేతనంగా నిలబడిపోయాను. 'లేదండీ! మీరు ఊహించుకుంటున్నదంతా మీ భ్రమండీ. మీ కంటే ఎక్కువగా ఉండాలని నే నెప్పుడూ ప్రయత్నించలేదండీ. నన్ను అపార్థం చేసుకోకండి. కాలం గడపక కథలు వ్రాయటం అలవాటు చేసుకున్నాను. నన్ను నమ్మండి ...'

కాళ్ళు పట్టుకుని ఏడ్చాను పసిపిల్లలా. కసాయి వాడికైనా మనసు ఉంటుందేమో కాని, అతనిలో మాత్రం ఏ సంచలనం కలగలేదు. కోటు వేసుకుని బయటకు వెళ్ళిపోయారు తనని కాదన్నట్లుగా. నా ఏడుపు చూసి ఆడుకుంటున్న బాబు పాకురుకుంటూ వచ్చాడు. వాడి చిరునవ్వే నా చీకటి వెలుగేమో? వాణ్ణి దరి చేర్చుకుని తనివిదీరా ఏడ్చాను ఆ రోజు...

• • •

చాలా రోజుల తరవాత కలం పట్టుకునేసరికి నాలో మరుగు పడిన భావాలకి

రూపం ఏర్పడుతూంది ఈ రోజు. గడియారం పన్నెండు గంటలు కొట్టింది. ఆలోచనల్లో గడుస్తున్న కాలమే తెలియు లేదు నాకు. బాబు మధ్య మధ్య ముసి ముసి నవ్వులు నవ్వుతున్నాడు. నిద్రలో చంటిపిల్లలకి దేవుడు కనిపిస్తాడంటారు, నిజమేనేమో?

బయట వర్షం జోరుగా కురుస్తూంది. గాలికి కిటికీ రెక్కలు ముందుకీ, వెనక్కీ ఊగిసలాడుతున్నాయి. కన్ను పొడుచుకున్నా కానరాని చీకటి బయట. దీపాలు ఉండి ఉండి ఆరిపోతున్నాయి. ఏ పేకాటలో మునిగిపోయారో గాని, ఆయన ఇంకా రాలేదు. మనసంతా భయం భయంగా ఉంది. వీధి తలుపు చప్పుడైంది. అతనే ... పరుగున వెళ్ళి తలుపు తీశాను.

'ఇంత ఆలస్యం ఎందుకు చేశావు తలుపు తియ్యడానికి? నీ కంటే మా పద్మే నయం. అర్ధరాత్రి అయినా పిలిచిన వెంటనే పలుకుతుంది. ఇడియట్!' ముద్దగా వస్తున్న మాట, ఎర్రబడిన కళ్ళు నాకు ఈ నాడు క్రొత్త కావు. కాని, ఎప్పటిలా సహించే శక్తి లేదు ఈ రోజు నాలో. 'పద్మ!' ఏదో కసి రేగింది నాలో. ఇరుగు పొరుగు వాళ్ళు 'మీ ఆయన ఎవరితోనో సినిమాకి వచ్చాడు, మేం చూశాం' అంటే నే నెప్పుడూ లెక్క చేయలేదు. కాని, ఇంక నాలో ఓర్పు పూర్తిగా నశించింది. పద్మట ... పద్మ. దాని ఇంటికే వెళ్ళండి. మరి ఇక్కడి కెందుకు వచ్చారు? నేను, బాబు చచ్చి పోయాం అనుకోండి. ఆ పద్మనే పెళ్ళిచేసుకోండి. అంత మంచిదైతే దాన్నే పెళ్ళిచేసుకోలేక పోయారా? నా మెడలో ఈ మూడు ముళ్ళు ఎందుకు ఉరి పోశారు? ఆ నాడు తెలియదా ఈ పద్మ మంచిదని ...?'

ఆవేశంలో ఏం అంటున్నానో నాకే తెలియలేదు. నా ఏడుపుతో సారామత్తు సగం వదిలిపోయింది. 'ఆడదానికి ఆవేశం పనికిరాదు, లలితా!' అమ్మ అన్న మాటలే చెవిలో గింగురుమంటున్నాయి. ప్చ్! తొందరపడ్డానేమో?

దగ్గరగా వస్తున్న అతనిలో ఏదో మార్పు కనిపించింది. ఎంతటి కసాయి వాడైనా కన్నీరు చూసి కరిగిపోతాడంటారు.

'ఏమండీ! నన్నూ, బాబునీ అన్యాయం చెయ్యకండి!' అతని చేతుల్లో వాలి పోయాను.

'లలితా! ఎందుకు పెళ్ళి చేసుకున్నా నని అడుగుతున్నావుకదూ? అయిదువేలు పోయినా ఇంత చక్కని వంట మనిషి ఎక్కడ దొరుకుతుంది చెప్పు నాకు?' నా చెంప ఛెళ్ళుమంది. నేను వంట మనిషినా?! నిర్ఘాంతపోయాను. నా వెర్రిగాని దానవుడు మానవుడుగా మారగలడా?

టేబిల్ మీద నేను వ్రాస్తున్న కాగితాలు గాలికి ఎగురుతున్నాయి. 'మళ్ళీ కథలేనా వ్రాస్తున్నావు? ఎన్ని సార్లు చెప్పాను మళ్ళీ నేను బ్రతికుండగా అలాంటి పని చెయ్యవద్దని?' ఒకటి ... రెండు ... మూడు ... వరసన నాలుగైదు దెబ్బలు పడటంతో కళ్ళు బైర్లు కమ్మాయి.

• • •

గడియారం నాలుగు గంటలు కొట్టింది. కళ్ళు విప్పి చూశాను. రాత్రి పడిపోయిన చోటనే ఉన్నాను. మంచం మీద ఆదమరిచి నిద్రపోతున్నారు ఆయన. బాబు క్రిందనే బొంతమీద నిద్రపోతున్నాడు. రాత్రి జరిగిన సంఘటన కళ్ళ ముందు మెదిలింది. ఎవరికోసం నేను బ్రతకడం? ఇష్టం వచ్చినట్లుగా ఆడుకోవడానికి నేను ఆటబొమ్మని కాదే?' నాకూ మనసుంది. పెంచుకునేందుకు మమతలున్నాయి. కాని, ఎవరికోసం? కనిపించని ఈ రేపటి వెలుగుకోసం ఎన్నాళ్ళు ఇలా నిరీక్షించడం? లేదు ... లేదు. నా బ్రతుక్కి చీకటే తప్ప వెలుగు రా దిక. నేను బ్రతకలేను. 'భగవాన్! ముప్పై ఏళ్ళుగా ఈ ఆటబొమ్మతో తనివితీరా ఆడుకున్నావు. ఇష్టం వచ్చినట్లు మనసు పగులగొట్టావు. ఇకనైనా విముక్తి కలిగించు.' ఏదో బలమైన నిశ్చయం కలిగింది నాలో. ఆఖరిసారిగా బాబుని తనివిదీరా ముద్దు పెట్టుకున్నాను.

'ఇక వీడు తల్లి లేని బిడ్డ!' తలుచుకుంటేనే గుండె తరుక్కుపోతూంది. లేదు ... ఫరవాలేదు. నేనంటూ లేని తరవాతఎవరుఏమైతే నా కేం? ధైర్యంతో ముందడుగు వేశాను. కాని, మనసు వెనక్కి లాగుతూంది. పెరటి తలుపు వరకు వెళ్ళిన నాకు 'అమ్మా!' అనే పిలుపు వినిపించింది. నా భ్రమ! బాబుకి మాటలే రావు. నన్ను 'అమ్మా!' అని పిలిచే దెవరు? వాడికి మాటలు వచ్చాక ఆ పదం అవసరమే ఉండదు. ప్చ్! ఇంకేమైనా వెనుదిరగను. నూతి గట్టు పట్టుకుని ఒక్కసారి ఈ విశాల ప్రపంచాన్ని తనివితీరా చూశాను. నా బలహీనతకి గాబోలు చుక్కలన్నీ ఫక్కున నవ్విన ట్లనిపించింది. 'నాలాంటి ఎంత మంది బలి అయినా ఫరవాలేదు. ఒక నాటికి ఈ సమాజంలో స్త్రీ స్త్రీగా గుర్తింపబడితే చాలు. నా సమాధిమీద నైనా స్త్రీ నూతన జీవితానికి పునాదులు


## వ్యయంతో కూడుకొన్న మరమ్మత్తుల ఖర్చు నుంచి తప్పించుకొనండి.

నియమంగా మూడు విధాల పనిచేసే త్రీ-ఇన్-వన్ ఆయిల్ ఉపయోగించండి.

3 IN 1

త్రీ-ఇన్-వన్ ఆయిల్



కుట్టు మిషనులు, సైకిళ్ళు, పంకాలు, తాళాలు, మడత బందులు మొదలైన అనేక గృహోపకరణాలకు నియమంగా ఆయిలు వెయ్యవలసిన అవసరం వుంటుంది. లేకపోతే అవి త్రుప్పు పట్టి పాడయిపోవడమో, మైల జమకూడడం మూలంగా సరిగ్గా పని చేయకపోవడమో జరుగుతుంది.

అన్ని ఆయిలులూ ఒకే విధంగా పని చేయవు. మూడు విధాల పని చేస్తుందేమో, త్రీ-ఇన్-వన్ ఆయిలు చాలా శ్రేష్ఠమయింది:

✓ కందెనగా పనిచేస్తుంది— యంత్ర పరికరాలు నిరాఘాటంగా పనిచేస్తాయి.

✓ శుభ్రం చేస్తుంది— పలుచగా వుంటుందేమో యంత్ర పరికరాలలో చక్కగా వ్యాపిస్తుంది. ధూళికి అవి జాం కాకుండా చూస్తుంది.

✓ త్రుప్పు పట్టనీయదు— కేవలం ఈ ఆయిలులోనే ఒక ప్రత్యేక త్రుప్పు నిరోధక పదార్థము వుంది.

మీ విలువైన గృహ పరికరాలను కాపాడుకొనేటందుకు నియమంగా సరియైన ఆయిలు వెయ్యండి— త్రీ-ఇన్-వన్ ఆయిలు.

త్రీ-ఇన్-వన్ ఆయిల్

యంత్ర పరికరాలకు సాటిలేని సంరక్షణకోరి

* Licenced user of TM: Geoffrey Manners & Co Ltd.

### చరిత్రకందని అమర వీరులు

# పలనాటి హనుమంతు

## ఎ. పండరినాథ్

**1919** ఏప్రిల్ 13 నాటి జలియన్‌వాలాబాగ్ హత్యాకాండ దేశంలో తీవ్ర అలజడిని కలిగించింది. సమావేశం జరుపుకుంటున్న నిరాయుధులైన భారతీయులపై కిరాతకుడు జనరల్ డయ్యర్ 1,650 రౌండ్ల కాల్పులు జరిపాడు. 379 మంది భారతీయులు —స్త్రీలు, పురుషులు, ముక్కుపచ్చలారని బాలబాలికలు, పసికందులు తుపాకీ కాల్పులకు గురి అయ్యారు. 1,200 మంది గాయపడ్డారు.

ఈ హింసాత్మక చర్య, ఇక్కడ ప్రవహించిన రక్తం ఎందరో భారతీయుల్ని పురికొల్పి దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనేలా చేసింది. దేశమంతటా ఈ దురంతానికి వ్యతిరేకంగా సభలూ, సమావేశాలూ, రైతు ఉద్యమాలూ, కార్మికోద్యమాలూ జరిగాయి. హిందూ, ముస్లింల ఐక్యత ఉవ్వెత్తున లేచింది.

అప్పుడే బ్రిటిష్ ప్రభుత్వం సైనిక శాసనాన్ని ప్రకటించింది. తుపాకీ కాల్పులు జరగని రోజంటూ లేకపోయింది. దేశమంతటా పరిస్థితి విషమించింది.

1920 సెప్టెంబర్‌లో కాంగ్రెస్ మహాసభ కలకత్తాలో సమావేశమై సహాయ నిరాకరణోద్యమానికి పిలుపు నిచ్చింది. భారతీయుల్లో ఉత్సాహం ద్విగుణీకృతమైంది. దేశమంతటా జాతీయ పతాకాలను ఆవిష్కరించసాగారు.

1921 లో బ్రిటిష్ ప్రభుత్వం 30 వేల మంది భారతీయుల్ని జైల్లో పెట్టింది. ఒక్క గాంధీజీ మినహా ప్రముఖులందరూ జైల్లో మ్రగ్గసాగారు. ఈ ఉద్యమ ఛాయలు ఆంధ్రలోని అన్ని ప్రాంతాలను అందుకున్నాయి. అలాగే పలనాడును కూడా.

పలనాడు అన్నివిధాలా వెనకబడ్డ ప్రాంతం. ఇక్కడ నీటి వనరులు బహు తక్కువ. అందువల్ల ఇక్కడ వ్యవసాయ కూలీలు తక్కువగా ఉండేవారు.

గ్రామాధికార్లు ఈ వ్యవసాయ కూలీలను దోచుకునే వారు. పంట పండినా, పండకపోయినా శిస్తు కట్టవలసిందే. ఈ పేద రైతులకు ఇంట్లోని సామాన్లన్నీ అమ్మినా పన్నుకు సరిపోయేది కాదు. పైగా కడుపు కాలి మండుతున్న రైతుల్ని గ్రామాధికార్లు దోచుకోసాగారు.

కోలుకుట్ల గ్రామానికి చెందిన కరణం మించాలపాడు గ్రామాన్ని దోచుకోసాగాడు. ఈ దోపిడీ విధానాన్ని చూసి పలనాటి హనుమంతు చలించిపోయాడు. పేద ప్రజలు పడే బాధల్ని తలుచుకొని నీరైపోయాడు. ఇక ఈ దోపిడీ విధానాన్ని ఎంతమాత్రం సహించరాదన్నాడు.

చుట్టుపట్ల గ్రామాల ప్రజలందరినీ కూడదీశాడు. పేద ప్రజలపై జరిగే దౌర్జన్యాన్ని మనమంతా కలిసి కట్టుగా ఎదిరించాలన్నాడు. ప్రజలంతా ఏకమయ్యారు. అధికార్లకు చెల్లించే మామూళ్ళు ఆపివేశారు. వెట్టి చాకిరీ నిలిపివేశారు.

ఈ సమయంలోనే పెదనందిపాడులో జరుగుతున్న శిస్తు నివారణోద్యమం వార్త ఇక్కడి ప్రజలకు అందింది. సమయం కోసం ఎదురుచూస్తున్న పలనాటి ప్రజలకు అది మార్గదర్శకమైంది.

1921 జనవరిలో పలనాడులో విప్లవ జ్వాలలు రేకెత్తాయి. పలనాటి హనుమంతు నాయకుడయ్యాడు. మించాలపాడును విప్లవ సైనిక శిబిరంగా తయారు చేశాడు.

గ్రామ ప్రాంతాలలో ప్రజా ఉద్యమం నడవసాగింది. శిస్తు లెవరూ చెల్లించరు. అధికారు లెవరైనా వస్తే వారికి నీరు కూడా ఇవ్వరు. వారి గుడ్డ లుతకరు. ఇలాంటి నిరాకరణోద్యమం గ్రామాధికార్లకు పిచ్చెత్తించింది. వారంతా అప్పటి బ్రిటిష్ ప్రభుత్వానికి మొర పెట్టుకున్నారు. అప్పుడే రూథర్ ఫర్డ్ అనే ప్రత్యేక కలెక్టర్ ఆ ప్రాంతానికి వచ్చాడు. మిలిటరీతో, మందు గుండు సామగ్రితో వచ్చాడు ఆ కలెక్టర్.

అతని అమానుష కృత్యాలకు అంతు లేకపోయింది. కనిపించిన రైతులను కాల్చారు. కనిపించిన స్త్రీలను చెరిచారు. గ్రామాల పెన్నింటినో తగుల బెట్టారు. మించాలపాడు చుట్టుపట్ల గ్రామ ప్రజలంతా రూథర్ ఫర్డ్ కావించిన అమానుష కృత్యాలకు బలైపోయారు. అయినా, అక్కడి ప్రజలు ధైర్యాన్నీ, దీక్షనూ కోల్పోలేదు. హనుమంతు నాయకత్వంలో చివరిదాకా పోరాడుతున్నారు.

రూథర్‌ఫర్డ్ మొదట ప్రజల దగ్గరకు పన్నులన్నీ చెల్లించవలసిందని పంపించాడు. మించాలపాడు గ్రామస్థులంతా ఊర్లో అడుగు పెట్టనద్దన్నారు కరణాన్ని. కరణం హనుమంతుని లొంగదీయ ప్రయత్నించాడు. చుట్టుపట్ల గ్రామాలు కలిపి ఒక ఎస్టేటును బ్రిటిష్ వాళ్ళతో ఇప్పిస్తానని ఆశ చూపాడు. హనుమంతు లొంగే ఘటం కాదు. నా ప్రజల్ని కాదని నేను నీరైనా త్రాగనన్నాడు. నా ప్రజలే నా ప్రాణమన్నాడు.

మరునాడే పోలీసులూ, మిలిటరీ అంతా కలిసి గ్రామంపై దాడి చేశారు. హనుమంతును, అనుయాయుల్ని పట్టుకోవడానికి కొండలూ, గుట్టలూ ఎక్కసాగారు. ఎక్కుతున్న మిలిటరీపై, పోలీసులపై రాళ్ళ వర్షం కురిసింది. ఊర్లో జనమంతా ఏకమైంది. పోరాటానికి సిద్ధమైంది. ఏటూ తోచక కరణం, మిలిటరీ కలిసి పన్నాగం పన్నారు.

హనుమంతు వచ్చి ఇన్స్పెక్టర్‌తో రెండు మాటలు మాట్లాడితే సరి, ఇక మేం వెనక్కి వెళతామన్నారు. రైతులు ఇదంతా నమ్మారు. హనుమంతుకు తెలిపితే హనుమంతు కూడా సిద్ధమయ్యాడు.

అక్కడే ఊరి బయట ఉన్న వాగు ప్రక్కనుండి కరణం, మిలిటరీ, పోలీసుల మధ్య ఉండి రాసాగారు. ఇటు వీర బొబ్బిలి హనుమంతు రాసాగాడు. అతని వెనక రైతులంతా నడవసాగారు. హనుమంతు వాగులోకి వస్తూనే ఉన్నాడు. ఢాం! అని ప్రేలింది తుపాకీ.

హనుమంతు డొక్క కుడి భాగం చీలుకుపోయింది. ఎడమచేత్తో డొక్క పట్టుకునే లోపలే మరో తూటా భుజంలోకి దూసుకుపోయింది. ఆజానుబాహు, విశాలమైన రొమ్ము, కోరమీసం గల వీరబొబ్బిలి నేల కూలింది. "సరే! మోసం చేస్తావట్రా!" అని గర్జించి నేల కూలాడు.

పోలీసులపై రాళ్ళ వర్షం కురిసింది. పెద్ద పెద్ద బండలు దొర్లాయి. దిక్కు తోచక మిలిటరీ వాళ్ళు గురిలేకుండా కాల్చారు. ఎంతోమంది రైతులు గాయపడ్డారు. మిలిటరీ వాళ్ళు రాళ్ళ దెబ్బలకు తట్టుకోలేక పిచ్చికుక్కలయ్యారు.

నేలకూలిన హనుమంతు దాహం, దాహం అంటూ అరవసాగాడు. ప్రజలు ముంతలతో నీళ్ళు తెచ్చి హనుమంతు కిస్తే అవి పోలీసులే త్రాగారు. చివరి ఘడియల్లో ఉన్న హనుమంతు రొమ్ముపై పొడిచారు నీచులైన మిలిటరీ వాళ్ళు. హనుమంతు చివరి శ్వాస విడాడు. రాత్రంతా శవాన్ని అక్కడే ఉంచి శవ పరీక్ష చేయించారు, లేనిపోనివి బనాయించడానికి. హనుమంతు శవాన్ని ఫోటో తీయడానికి రూథర్ ఫర్డ్ అనుమతించలేదు. హనుమంతు శవాన్ని వాగు ప్రక్కనే సమాధి చేయించాడు. ఇప్పుడా వాగుకు 'హనుమంతు వాగు'అని పేరొచ్చింది.

హనుమంతు బలిదానంతో వీర పలనాడు కీర్తి మరీ వన్నెకెక్కింది. ★

---

పడనియ్యి.' రెండు చేతులు జోడించాను. కళ్ళు మూసుకున్నా, విప్పినా బాబే కనిపిస్తున్నాడు. శరీరం తేలికైపోతూంది. ఏదో తెలియని భయం. వెనకనుండి ఎవరో నా చీర పట్టుకుని లాగుతున్నట్లుంది. ప్చ్! అంతా నా భ్రమ!

"మ్మ మ్మ ...' బాబు ఏడుస్తున్నాడు. ఎక్కడో కాదు, నా కాళ్ళ దగ్గరే. చీర పట్టుకునిలాగుతున్నాడు. ఇటు మమకారం అటు విరక్తి..., రెండింటి మధ్య మనసు నలిగిపోయింది. పాల కై మంయినట్లుంది, బాబు గుక్క పట్టి ఏడుస్తున్నాడు. చివరికి నేను ఓడిపోయాను, మమకారమే జయించింది.

"బాబూ! లేదు, బాబూ, నిన్ను వదిలి నే ఉండలేను. తెగని బంధం మనది. మా ఇద్దరి మధ్య నీ పసి హృదయం నలిగిపోకూడదు. పద.' క్షణం క్రితం నన్ను పీడించిన భయం ఏమైందో తెలియదు. ఏదో తెలియని తృప్తి, ఆశ.

ఒక చేతిలో పాలసీసా పట్టుకుని పాలు తాగుతున్నాడు బాబు. రెండవ చేతితో నా చీర గట్టిగా పట్టుకున్నాడు. మళ్ళీ ఎక్కడికైనా వెళ్ళిపోతానని భయంకాబోలు! తెల్లగా తెల్లవారింది.

రాత్రి కీళ్ళు విరిచిన ఆట బొమ్మ తీసి మళ్ళీ నేలకేసి బాదుతున్నాడు బాబు. నా కథ కిదే చివరి మలుపేమో? ★